క్లుప్తంగా

అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

వాజేడు: ఏటూరునాగారం ఐటీఐలో జరిగే అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఐటీఐ కళాశాల ట్రెనింగ్ ఆఫీసర్ యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ పాస్ మెమోలను, మిగతా ధ్రువీకరణ పత్రాలను తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ నెల 9న జరిగే అప్రెంటీస్ మేళాలో పాల్గొనాలని కోరారు.

తాడ్వాయిలో వీడియోసాంగ్ చిత్రీకరణ



ఎస్ఎస్‌తాడ్వాయి: యూ ట్యూబ్ ములుగు టీవీ చానెల్ ప్రొడ్యూసర్ కోట సందీప్, డైరెక్టర్ నాగం పరశురాం ఆధ్వర్యంలో తాడ్వాయిలో జంగమయ్య వీడియోసాంగ్‌ను శుక్రవారం చిత్రీకరించారు. ప్రకృతి అందాల అటవీ ప్రాంతంలో జంగమయ్య పాటను చిత్రీకరించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పాట చిత్రీకరణ సన్నివేశాలను తిలకించారు. జంగమయ్య పార్ట్–3 4 పాటను చిత్రీకరిస్తున్నట్లు ప్రొడ్యూసర్ సందీప్ తెలిపారు. పాట చిత్రీకరణకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, తాడ్వాయి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కోట రమేశ్‌లు హాజరై ప్రారంభించారు.

అక్రమ అరెస్టులతో అణచివేస్తున్న ప్రభుత్వం



వెంకటాపురం(ఎం): బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టు చేస్తూ పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధిస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీదేవిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు భయపడేది లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తండా రమేశ్, గట్టు కుమారస్వామి, అంతటి రాము తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వాజేడు : శీతాకాలంలో వచ్చే వ్యాధులపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక వైద్యాధికారి కొమరం మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలను ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ శాలినిమిశ్రా ఆదేశాల మేరకు శుక్రవారం పరిశీలించారు. స్టాక్ రూమ్, వంట గదిని చూసిన ఆయన వంటలను రుచి చూశారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూసుకోవాలని వార్డెన్‌కు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడుతూ శీతాకాలం అప్రమత్తంగా ఉండాలని, దగ్గు, జలుబు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, అనూష, లఖాన్, ఏఎన్ఎమ్ తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యశ్వంత్

టేకుమట్ల: ఇటీవల జరిగిన ఆన్‌లైన్ ఓటింగ్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన వైనాల యశ్వంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం పని చేశానని, అందుకు నన్ను గుర్తించిన యువజన నాయకులు పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో పార్టీ పటిష్టత కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పని చేస్తానని అన్నారు.

ప్రమాదవశాత్తు హార్వెస్టర్ దగ్ధం

మల్హర్: మండలంలోని మల్లారం పంచాయతీ పరిధిలోని దబ్బగట్టు శివారులో గురువారం ఓ రైతుకు చెందిన పొలంలో హార్వెస్టర్ వరిపంట కోశాడు. మరో రైతు పొలం వద్దకు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఇంజన్ వేడెక్కి షార్ట్ సర్క్యూట్‌తో హార్వెస్టర్ బ్యాటరీ దగ్ధమైంది. దీంతో మంటలు భారీగా చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. దీంతో రైతులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా అది వచ్చేలోపే స్థానికులు, రైతుల సాయంతో మంటలను ఆర్పివేశారు. డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

వెలవెలబోతున్న క్రీడా ప్రాంగణాలు



చెట్ల పొదలతో ఉన్న ప్రగళ్లపల్లి క్రీడాప్రాంగణం



గుంతలు పడిన వాజేడులోని ఆటస్థలం

- లక్షలు ఖర్చు చేసి నిర్లక్ష్యంగా వదిలేశారు
- వర్షాలకు గుంతలు పడుతున్న ఆట స్థలాలు

వాజేడు : బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు ఆలనాపాలన లేక వెలవెలబోతున్నాయి. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా ఏజెన్సీలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడానికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని భావించారు. అందుకనుగుణంగా జీపీల వారీగా ఆట వస్తువులను కూడా సరఫరా చేశారు. కానీ నేటి వరకు యువకులు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆట స్థలాల్లో ఆడుకున్న పాపాన పోలేదు. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఆట స్థలాలు నేడు ఆలనాపాలన లేకుండా మరుగున పడుతున్నాయి. కొన్ని క్రీడా ప్రాంగణాల్లో వర్షాలకు గుంతలు పడగా మరికొన్ని ప్రాంగణాల్లో పొదలు మొలిచాయి. క్రీడాప్రాంగణాల వైపు అధికారులు, క్రీడలపై మక్కువ ఉన్న యువకులు చూసిన పాపానపోవడం లేదు. నేడు, రేపు గ్రామ పంచాయతీల్లో ఈనెల 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు క్రీడా ప్రాంగణాలను శుభ్రం చేయకపోవడంతో పోటీలు ఎక్కడ నిర్వహిస్తారో వేచి చూడాలి మరీ.

గుడుంబా, బెల్ట్‌షాపులను రద్దు చేయాలి

- పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

ఏటూరునాగారం : మండలంలోని చెల్పాకలో గుడుంబా, బెల్ట్‌షాపులను రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేసినట్లు పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం చెల్పాక జీపీ ఆవరణలో పెసా గ్రామ సభలో సీఎం గిరివికాసం బోర్లు కల్పించాలని, గుడుంబా, బెల్ట్ షాపులను రద్దు చేయాలని ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. గ్రామసభకు కుల ఆచార సాంప్రదాయ గ్రామపెద్ద సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు కాల్వలు నిర్మించాలని, నిరుపేద గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ఎస్టీ కమ్యూనిటీ హాల్, సాగుభూములకు ఆర్ఓఎఫ్ పట్టా ఇవ్వాలని కోరారు. చెల్పాక పెద్ద చెరువును మరమ్మతు చేసి, జంపన్న వాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఉమ్మడి పంచాయతీ పరిధిలోని 6 చెరువులకు నీటిని పంపింగ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింత రమేష్, పంచాయతీ కార్యదర్శి సందీప్, తాటి విజయ్, చాట్ల వేణుగోపాల్ పాల్గొన్నారు.

చీమల సందీప్‌కు సన్మానం

కాటారం: కాంగ్రెస్ యూత్ విభాగం మంథని నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్నికైన చీమల సందీప్‌ను శుక్రవారం మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ప దవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమ ంలో కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు, కా మిడి వెంకట్‌రెడ్డి, దేవేందర్, రాజు, మధూకర్‌రెడ్డి, సత్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి



అవగాహన కార్యక్రమంలో విద్యార్థులతో అధికారులు

- జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ రమాదేవి

ములుగు రూరల్: బాలికలు స్వేచ్ఛగా క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎదగాలని జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ పి.రమాదేవి అన్నారు. మండలంలోని దేవగిరి పట్నం మైనారిటీ పాఠశాలలో బాలల పరిరక్షణ అధికారి ఎస్.హరికృష్ణ శుక్రవారం బాలలు, మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమాదేవి హాజరై మాట్లాడారు. బాలల పరిరక్షణ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ చట్టాలు 1098, 112 లపై అవగాహన కల్పించారు. సఖి కేస్ వర్కర్ సాధన మాట్లాడుతూ సఖి ఐదు రకాల సేవలను వివరించారు. డీహెచ్‌ఈడబ్ల్యూ ఎస్ఎఫ్ఎల్ శిరీష మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా బాలికలు, మహిళలకు అందిస్తున్న వివిధ ఆర్థిక స్వావలంబన పథకాలను గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవులు ఐక్యంగా అభివృద్ధి చెందాలి

- తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబయ్య యాదవ్



మాదం సాగర్ (జిల్లా అధ్యక్షుడు)



గొర్రె శ్రీను (మండల అధ్యక్షుడు)

ములుగు: యాదవులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఐక్యంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేషబోయిన సాంబయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని గ్రామ పంచాయతీ అతిథి భవనంలో సంఘం సమావేశం రాష్ట్ర కార్యదర్శి కోరె రవియాదవ్ అధ్యక్షతన నిర్వహించగా సాంబయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీలకతీతంగా సంఘం భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా , ములుగు మండల కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మాదం సాగర్(ఉమామహేశ్వర్), ప్రధాన కార్యదర్శిగా గాధం కుమారస్వామి యాదవ్, ఉపాధ్యక్షులుగా మర్రి గట్టయ్యయాదవ్, ఏల్పుల బుచ్చయ్యయాదవ్, కార్యదర్శిగా బక్క రాజ్‌కుమార్ యాదవ్, కోశాధికారిగా బాలుగు ఐలయ్య, సహాయ కార్యదర్శిగా బాషబోయిన మాలగం , కమిటీ సభ్యులుగా సర్వాపుల ప్రసాద్‌యాదవ్, భూషబోయిన రమేష్‌యాదవ్, అప్పుల వెంకన్న, కొంరయ్యలు ఎన్నికయ్యారు. ములుగు మండల అధ్యక్షుడిగా గొర్రె శ్రీనివాస్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడిగా బైకాని విష్ణుయాదవ్, వెంకటాపురం(ఎం) మండల అధ్యక్షుడిగా కాయిత రవియాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. సంపత్‌యాదవ్‌లు ఎన్నికయ్యారు.

ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉండాలి



నూతన అధ్యక్షుడు శంకర్‌కు కండువా కప్పుతున్న చంద్రమౌళి

చిట్యాల: ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో పోరాటానికి మాదిగలు అందరు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాలలకు కొమ్ముకాస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటం చేయాలన్నారు. అందుకు మాదిగలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొడ్డి శంకర్, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి మొగిలి, మహిళ మండల అధ్యక్షురాలిగా మట్టివాడ సుమలతలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నేరేళ్ల ఓదేలు, జేరుపోతుల ఓదేలు, శ్రీనివాస్, రమేశ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న పుట్ట మధు

కాటారం: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను నయవంచనకు గురిచేసి అధికారంలోకి వచ్చిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. అంతకముందు అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్ట మధు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ ఆరు గ్యారంటీలు, 420 అంశాలతో మేనిఫెస్టో తయారు చేసి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయలను దండుకుంటున్నారే తప్ప ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలకు మేనోఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్‌బాబు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి, సొంత మండలానికి మంత్రి శ్రీధర్‌బాబు ఏం చేశారో చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్‌లు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారిపోయాయని పార్టీ నాయకులు చెపితేనే పోలీసులు ఫిర్యాదు తీసుకునే పరిస్థితుల్లో ఉన్నారని మధు విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని వాటికి బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, నాయకులు జక్కు రాకేశ్, జోడు శ్రీనివాస్, రామిళ్ల కిరణ్, జక్కు శ్రావణ్, ఊర వెంకటేశ్వరరావు, మందల లక్ష్మారెడ్డి, చీమల వంశీ, రమణ, శ్రీలక్ష్మిచౌదరి, మమత, బాలరాజు, సద్వలి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- మాజీ జెడ్పీటీసీ చందు



గోవిందరావుపేట : పస్రాలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శ్యాంబాబు

ఏటూరునాగారం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కన్నాయిగూడెం మాజీ జెడ్పీటీసీ చందు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంపల శివకుమార్, చెన్నూరి బాలరాజు, వే ల్పుల సమ్మక్క, బెడిక రమేశ్, వావిలాల నర్సింహారావు, నవీన్, రవికుమార్, శ్యామ్ పాల్గొన్నారు.

బీఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళి

గోవిందరావుపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రా జ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు అన్నారు. అంబేడ్కర్ వర్ధంతిని మండలంలోని పస్రాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా, మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జా తీయ నాయకులు ఇరుగు పైడి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిళి, దేపాక కృష్ణ, పంగ శ్రీను, శ్రీనివాస్, ప్రవీణ్, సాంబయ్య, శేఖర్,లడ్డు, శ్రీరామ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం

మంగపేట: మండలంలోని కమలాపురం, మంగపేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కమలాపురం, మంగపేటలోని అంబేడ్కర్ విగ్రహాలకు అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు, పలువురు దళిత, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతి నిధులు పూల మాలలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలు, ప్రముఖ రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం మండల కమిటీ నాయకులు, కమలాపురం గ్రామ కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి, జిల్లా నాయకులు యానయ్య, పున్నారావు, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు వేర్వేరుగా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు కిరణ్ వర్మ, దళిత సంఘాల నాయకులు సుందర్‌రావు, మల్లేశ్, సాగర్, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: అంబేడ్కర్ వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పీటీసీ చందు



మంగపేట: మాజీ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు



వెంకటాపురం(కె): అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వాజేడు : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

నేడు ఎమ్మెల్యే రాక

రేగొండ : కొత్తపల్లిగోరిలో నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీకి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నేడు (శనివారం) రానున్నట్లు రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, లబ్ధిదారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

14న లోక్ అదాలత్

టేకుమట్ల: ఈ నెల 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందని, రాజీ కుదుర్చుకుంటే కక్షిదారులిద్దరికి న్యాయం జరుగుతుందని అన్నారు.

ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నేతలు

ములుగు: జిల్లా కలెక్టర్ దివాకర అవినీతి అధికారులకు అండగా ఉంటున్నారని ఓ పీడీఎఫ్ పత్రికలో ప్రచురితమైన వార్త కథనంపై జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో టీజీఓ ఎస్, ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జిల్లా అభివృద్ధికి కలెక్టర్ ఎంతో కృషి చేస్తున్నారని, అలాంటి వ్యక్తిపై నిరాధార వార్తలు బయటికి రావడాన్ని ముక్తకంఠంతో ఖండించారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతున్న క్రమంలో ఓ శాఖ ఉన్నతాధికారి, క్రీడల శాఖ ఇన్‌చార్జి పత్రికల పట్ల అనుచితంగా మాట్లాడడం మరో చర్చకు దారితీసింది.

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ: మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహ ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం తండా స్టేజీ నుంచి గణపురం మండలంలోని బుద్దారం వరకు రూ.15 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాండవుల గుట్టలు, బుగులోని గుట్టల అభివృద్ధికి, రామన్నగూడెం స్టేజీ నుంచి కోటంచ ఆలయం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, జిల్లా, మండల నాయకులు పున్నం రవి, మేకల భిక్షపతి, బానోతు రవిందర్, కోగిల క్రాంతి, స్వామి, బొజ్జం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.